# యాదగిరిగుట్టలో భక్తుల కోలాహలం



యాదగిరిగుట్ట ఆలయ మాఢ వీధుల్లో భక్తులు

యాదగిరిగుట్ట, నవంబర్ 5 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో భక్తుల సందడి నెలకొన్నది. ఆదివారం సెలవు కావడంతో స్వామివారి దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఎటుచూసినా భక్తులే కనిపించారు. స్వామివారి ధర్మదర్శనానికి 3 గంటలు, ప్రత్యేక దర్శనానికి 2 గంటల సమయం పట్టిందని భక్తులు వెల్లడించారు. స్వామి, అమ్మవార్లకు నిత్యారాధనలు శాస్త్రోక్తంగా జరిగాయి. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో నారసింహులు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖమండపంలో శ్రీవారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా భక్తులకు సువర్ణపుష్పార్చన జరిపించారు. ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి కల్యాణోత్సవ సేవ జరిపారు. అనంతరం కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వెంచేపు చేసి కల్యాణతంతు చేపట్టారు. లక్ష్మీసమేతుడైన నారసింహుడిని ఆరాధిస్తూ సుమారు గంటన్నరకు పైగా నిత్య తిరుకల్యాణ తంతు జరిపారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి, దర్బార్ సేవలు అత్యంత వైభవంగా చేపట్టారు. రాత్రి స్వామివారికి తిరువారాధన చేపట్టి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి సహస్రనామార్చన జరిపారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సుమారు 32 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ.44,25,279 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ గీత, అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి తెలిపారు.

# మునుగోడు గడ్డపై గులాబీ జెండా ఎగురడం ఖాయం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
- వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరికలు



సంస్థాన్‌నారాయణపురం : గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 5 : మునుగోడు గడ్డపై ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగురడం ఖాయమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సర్వేల్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుంచి 30 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ కట్టెల భిక్షపతి, ఎంపీటీసీ ఈసం యాదయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, గ్రామశాఖల అధ్యక్షులు వీరమళ్ల జంగయ్య, బీఆర్‌ఎస్‌వీ అధ్యక్షుడు నలపరాజు రమేశ్, నాయకులు కూసుకుంట్ల సత్తిరెడ్డి, వీరమళ్ల వెంకటేశం, నలపరాజు స్వామి, సీతారాంరెడ్డి, కట్టెల సత్తయ్య, మహేశ్ పాల్గొన్నారు.

మునుగోడు : మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్ నాయకులు మదనబోయిన పరమేశ్, మేక నవీన్‌రెడ్డి, సింగపంగ అశోక్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. చేరిన వారిలో మేకల నాగిరెడ్డి, నకరేకంటి సతీశ్, బొడ్డు లింగస్వామి, నాంపల్లి నాగరాజు తదితరులు ఉన్నారు.

మర్రిగూడ : మండలంలోని మేటిచందాపురం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ఏరుకొండ రఘు, యాదయ్య, యాదగిరి, వెంకటేశ్, చిట్టిమల్ల భిక్షపతి, నీలకంఠం శ్రీను, ఏరుకొండ నరేశ్‌తోపాటు పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో శనివారం రాత్రి హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఊరిపక్క సరితానగేశ్, మాజీ సర్పంచ్ చెర్కు లింగంగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు ఐతగోని అశోక్‌గౌడ్, నాయకులు ఏరుకొండ అబ్బయ్య, లింగస్వామి, ఐతగోని గణేశ్, ఏరుకొండ నరేశ్ పాల్గొన్నారు.

# అభివృద్ధికి మద్దతుగా బీఆర్‌ఎస్‌లో చేరికలు

- తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార



అడ్డగూడూరు : గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

అడ్డగూడూరు, నవంబర్ 5 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధికి మద్దతుగానే వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో స్వచ్ఛందంగా చేరుతున్నట్లు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని జానకిపురానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు 20 మంది ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రానికి సీఎం కేసీఆరే శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బీఆర్‌ఎస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. మరోసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేందుకు అందరూ కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, సింగిల్‌విండో చైర్మ న్ పొన్నాల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, సర్పంచ్ కొప్పుల మోహన్‌రెడ్డి, నాయకులు శ్రీరాముల అయోధ్య, పూలపల్లి జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఖేల్ ఖతం

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరిక



యాదగిరిగుట్టలో మండల కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు కన్నాయి సుగుణకు గులాబీ కండువాకప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎన్‌డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, నవంబర్ 5 : ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఖేల్ ఖతమైందని, ఆ పార్టీ నాయకుల శ్రమ వృథా ప్రయాసేనని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు కన్నాయి సుగుణ, సీనియర్ నాయకుడు మాటూరి బాలయ్య, బొమ్మలరామారం మండలం బోయినపల్లికి చెందిన 100 మంది కాంగ్రెస్ నాయకులు, మేడిపల్లికి చెందిన 200 మంది, గుండాల మండలం కొమ్మాయిపల్లికి చెందిన 100 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్ని బూటకపు వాగ్దానాలు చేసినా ప్రజలంతా బీఆర్‌ఎస్ వైపే ఉన్నారని తెలిపారు. రాబోయే కాలంలో ప్రతి ఇంటికీ రూ.400లకే వంట గ్యాస్, రూ.15 లక్షల ఆరోగ్య బీమా, రూ.5 లక్షల ప్రమాద బీమా, ఆసర పింఛన్ రూ.5,016 అందాలంటే బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, బీఆర్‌ఎస్ బోయినపల్లి గ్రామశాఖ అధ్యక్షులు వడ్త్య దాసునాయక్, మేడపల్లి అధ్యక్షుడు సిద్దెంకి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు వరిగంటి భిక్షపతి, సర్పంచ్ సుర్వి గోవింద్, ఉప సర్పంచులు రమావత్ సురేశ్, కొండబోయిన పరశురాములు, వార్డు సభ్యులు నరేశ్, రామకృష్ణారెడ్డి, మహేశ్, నరేశ్, రాములు, నాయకులు మహేశ్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## హరిదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా చేరికలు

ఆత్మకూరు(ఎం) : కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్, బీజేపీలకు చెందిన సుమార్ 15 వందల మంది ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి హాజరై ఆయా పార్టీల నాయకులను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ నుంచి పీఎస్ గార్డెన్స్ వరకు 5 వేల మందితో బీఆర్‌ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గ ప్రజలంతా బీఆర్‌ఎస్ వైపే ఉన్నారని, సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బీసు చందర్‌గౌడ్, పంజాల వెంకటేశ్‌గౌడ్, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా డైరెక్టర్లు కోరె భిక్షపతి, బీసు ధనలక్ష్మి, బీఆర్‌ఎస్ యాదగిరిగుట్ట మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్ గడ్డమీది రవీందర్‌గౌడ్, ఎంపీటీసీ యాస కవిత, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు లగ్గాని రమేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ మాజీ మండలాధ్యక్షుడు బాషబోయిన ఉప్పలయ్య, మాజీ ఎంపీపీ హేమలత, సీనియర్ నాయకులు పూర్ణచందర్‌రాజు, రవీందర్‌రెడ్డి, మహిళ, యువజన, విద్యార్థి, బీసీ, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు అరుణ, శంతన్‌రాజు, నాగరాజు, వెంకటేశ్వర్లు, అజీమొద్దీన్, శ్రీను, బీఆర్‌ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ ప్రవీణ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దశరథగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకన్న పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే నిమ్నవర్గాల అభ్యున్నతి

- మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్
- బీఆర్‌ఎస్‌లో చేరిన ఎరుకల సంఘం నాయకులు



బొమ్మలరామారం : ఎరుకల సంఘం నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, కల్లూరి రాంచందర్‌రెడ్డి

బొమ్మలరామారం, నవంబర్5 : సీఎం కేసీఆర్‌తోనే నిమ్న వర్గాల అభ్యున్నతి జరిగిందని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కల్లూరి రాంచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎరుకల సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎరుకల సంఘం నాయకులు ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి తమ మద్దతు ప్రకటించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ మాట్లాడుతూ.. గత 60 ఏండ్లుగా ఎరుకల కులస్తులను ఏ ప్రభుత్వాలూ గుర్తించలేదన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఎరుకల కులస్తుల స్థితిగతులను మార్చాలని తలచి హైదరాబాద్‌లో ఎరుకల సంఘం భవన నిర్మాణానికి రూ.5కోట్ల నిధులు, ఎకరం స్థలం కేటాయించినట్లు తెలిపారు. ఎరుకల కులస్తులను రాజకీయంగా గుర్తిం చి ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది బీఆర్‌ఎస్ పార్టీ మాత్రమేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎరుకల సంఘం యువజన విభాగం నుంచి 80 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి భిక్షమయ్యగౌడ్, కల్లూరి రామచంద్రారెడ్డి గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కుతాడి సురేశ్, ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గొడుగు శోభాచంద్రమౌళి, ఎరుకల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుతాడి బాలరాజు, జిల్లా నాయకుడు కెంసారం రవి, యువజన విభాగం జిల్లా కార్యదర్శి కావడి ప్రవీణ్, మండలాధ్యక్షుడు కెంసారం నాగారాజు, ప్రధాన కార్యదర్శి కుతాడి మహేందర్, కెంసారం ఎల్లయ్య, నవీన్, లక్ష్మయ్య, యాదయ్య పాల్గొన్నారు.